సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 14 | అక్టోబర్ | 2024 | పేజీలు : 18




## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఆయుధ పూజ



5 లో



# గన్‌తో కాల్చుకొని ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య): గన్‌తో కాల్చుకుని ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది.జిల్లా కలెక్టరేట్లోని స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గుడిబోయిన శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. స్ట్రాంగ్ రూమ్ వద్ద గన్‌తో మిగతా 2లో..



# కొండా వర్సెస్ రేవూరి

అధికార పార్టీలో వర్గ పోరు... ధర్మారంలో ఫ్లెక్సీల రగడ

ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడంతో

కొండా,రేవూరి వర్గీయుల మధ్య ఘర్షణ

ధర్మారం గేట్ వద్ద కొండా వర్గీయుల రాస్తారోకా ...భారీగా ట్రాఫిక్ జామ్

కార్యకర్తల అరెస్టు పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

కార్యకర్తలతో నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లిన మంత్రి సురేఖ

కొండ సురేఖ రాకతో గీసుగొండ పోలీస్ స్టేషన్లో తీవ్ర ఉద్రిక్తత

కొండా నినాదాలతో దద్దరిల్లిన పోలీస్ స్టేషన్

గీసుగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

2 లో



# కన్నుల పండుగగా భద్రకాళి తెప్పోత్సవం



### ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 13 ,మేజర్ న్యూస్ దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకులు నిర్వహించిన తెప్పోత్సవం కన్నుల పండుగ గా జరిగింది.రాష్ట్ర, దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మిగతా 2లో..

# ఈత వచ్చినా తప్పని గండం

### చలివాగులో గల్లంతై ఇద్దరు మృతి

### పండుగ పూట వెల్లంపల్లిలో విషాద ఛాయలు

8 లో



# కొండా వర్సెస్ రేవూరి

గీసుగొండ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) పరకాల శాసనసభ నియోజకవర్గం పరిధిలో అధికార పార్టీలో వర్గ పోరు రోజురోజుకు ముదురుతుంది. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు వర్గాల మధ్య వార్ నడుస్తుంది. కొద్ది నెలల క్రితం ఎమ్మెల్యే రేవూరి, మంత్రి కొండా సురేఖ



మధ్య ఫోన్ లో జరిగిన వాగ్వాదం ఆడియో ఒకటి వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఎమ్మెల్యే రేవూరి, మంత్రి సురేఖ వర్గాల మధ్య వివిధ సందర్భాల్లో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా దసరా పండుగను పురస్కరించుకొని గీసుకొండ మండలం ధర్మారం వద్ద వెలిసిన ఓ ఫ్లెక్సీ ఇరు వర్గాల మధ్య వివాదానికి దారి తీసింది. ప్రజలకు విజయదశమి





శుభాకాంక్షలు తెలియజేస్తూ ధర్మారంలో కొండా వర్గీయులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ఫోటో లేదని ఆయన వర్గీయులు పేర్కొనడం, తర్వాత ఇక్కడ ఫ్లెక్సీ ధ్వంసం కావడంతో శనివారం రేవూరి, కొండా వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. తనపై ఆరుగురు వ్యక్తులు ముసుకు సురేష్, కూస రాజ్ కుమార్, చుంచు రాజు ,బండి రాజకుమార్, చౌడ శివప్రసాద్, ముసుకు రంజిత్ కుమార్, మహేశ్వర్ వంశీ, దాడి చేశారని పిట్టల బాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుకొండ పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిరసనగా కొండా వర్గీయులు ఆదివారం ఆందోళనకు దిగారు.

## ధర్మారంలో రాస్తారోకో....






పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని విడిచి పెట్టాలనే డిమాండ్ తో ధర్మారం వద్ద వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పోలీసులకు, రాస్తారోకోలో పాల్గొన్న వారికి మధ్య జరిగింది. ఈ క్రమంలో మంత్రి సురేఖ నేరుగా ధర్మారం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఒక ఆటోలో గీసుకొండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై చేయి చేసుకున్న డిసిపి, ఏసిపి, ఇన్ స్పెక్టర్ ను విధుల





నుంచి రిలీవ్ చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. సమాచారం తెలియగానే కొండా వర్గీయులు వివిధ గ్రామాల నుంచి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. దీంతో కొద్దిసేపు స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అప్పటికే వరంగల్ పోలీస్ కమిషనర్ అర్బన్ అంబర్ కిషోర్ ఝా గీసుకొండ పోలీస్ స్టేషన్ చేరుకొని మంత్రితో మాట్లాడారు. కొద్దిసేపటి తర్వాత మంత్రి సురేఖ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే రేవూరి వర్సెస్ కొండా వర్గీయుల మధ్య జరుగుతున్న వార్ ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది.

## గన్ తో కాల్చుకొని ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



మొదటి పేజీ తరువాయి..

ఎఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కాల్చుకున్నాడు. పోలీస్ సిబ్బంది సమాచారం మేరకు జిల్లా ఎస్పీ సుదీర్ రంనాద్ కెకెన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సమస్యల?, ఉద్యోగంలో పని బారంతో ఆత్మహత్య చేసుకున్నాడా? అనేది తెలియాల్సి ఉంది.గత కొద్దిరోజులు నుండి భార్య,భర్తల మధ్య విభేదాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మృతునికి భార్య,కుమారుడు ఉన్నారు.

## కన్నుల పండుగగా భద్రకాళి తెప్పోత్సవం

మొదటి పేజీ తరువాయి..

భద్రకాళి ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతంపలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా అమ్మవారికి సాయంత్రం భద్రకాళి చెరువులో అర్చకులచే చక్రస్నాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రి





బద్రేశ్వరులను హంస వాహనంపై ఊరేగించారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపై తెప్పోత్సవం (జల క్రీడోత్సవం) కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

## ప్రశాంతంగా నిమజ్జనం

ఆత్మకూరు, అక్టోబర్ 13, (సూర్యన్యూస్): దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని గత తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దేవి దుర్గామాత ఆదివారం శోభయాత్ర నిర్వహించి ఘనంగా నిమజ్జనం చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్ వద్ద ప్రతిష్ట చేసిన దుర్గామాతకు ప్రతిరోజు ఉదయం సాయంత్రము పురోహితులు ఆరుట్ల మాధవ మూర్తి వేద మంత్రోచ్చారణలు, నిత్య పూజలు, నైవేద్యాలు ,మహా అన్నప్రసాదాలు ఇత్యాది కార్యక్రమాలు భవాని దీక్ష దారులు భక్తులు ప్రతిరోజు నిర్వహించారు. కాగా





దుర్గామాతను నిమజ్జనం చేయడం కోసం ఆత్మకూరు మండల కేంద్రంలోని పురవీధుల్లో ఘనంగా శోభాయాత్ర నిర్వహిస్తూ కోలాటాలు డీజే పాటలు ముత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా చెరువు వద్దకు తీసుకెళ్లి ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది టింగిలికారు సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు పోలు రాజేష్ కుమార్, నాగ బండి శివప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, మునుకుంట్ల సతీష్, తణుగుల సందీప్, వైన్యాల శ్యాం,బూర సాయి కుమార్, వైనాల రవి, భారతమ్మ, భవాని దీక్ష దారులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దసరా వేడుకలో ఉద్రిక్తత

### గీసుగొండలో రెండు వర్గాల తోపులాట

గీసుగొండ అక్టోబర్13 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో జరిగిన దసరా ఉత్సవాల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.గాంధీ బొమ్మ సెంటర్ లోని గ్రామ దేవత బొడ్రాయి వద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా మేకపోతును బలి ఇచ్చే సమయంలో తోపులాట జరిగింది.ఇదే సమయంలో కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ హంగామా సృష్టించారు.ఒకే పార్టీకే చెందిన రెండు వర్గాలు ఒకరికొకరు తోసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గీసుగొండ ఎస్.ఐ కుమార్, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని లాఠీలకు పని చెప్పి చెదరగొట్టారు.దీంతో గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

## ఏఎంవిఐ గా సెలెక్ట్ అయిన అన్నెం శ్రీహర్షవర్ధన్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివారెడ్డి పల్లె గ్రామానికి చెందిన అన్నెం శ్రీహర్షవర్ధన్ రెడ్డి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయ్యారు.28-6-2023 న పరిక్షలు రాయగా 10-10-2024 న విడుదలై తుది ఫలితాల్లో శ్రీహర్షవ ర్ధన్ రెడ్డి ఎఎంవిఐ గా సెలెక్ట్ అయ్యారు.ఆదివారం అతను మాట్లాడుతూతాను గత కొన్ని సంవత్సరాలుగా గ్రూపక్స్ కు ప్రిపేర్ అవుతున్నానని ఎఎంవిఐ గా సెలెక్ట్ కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.తన తల్లి అన్నెం శోభ, భార్య వర్షిణిభాను,అత్తమామలు డి.చంద్రభాను, శారదాభాయిలు తన విజయానికి కారణమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే త్వరలో గ్రూప్-1మేయిన్స్ కు సన్నద్ధమవుతానని అందులో అడిషనల్ కలెక్టర్ గా సెలెక్ట్ కావడమే తన లక్ష్యమని శ్రీహర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

## బాధిత కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మట్ట రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా హనుమకొండ లోని గణేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ఆసుపత్రికి చేరుకుని మట్ట రాజయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



## ఘనంగా దసరా వేడుకలు

చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): దసరా పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 30 గ్రామాలలో ఆదివారం దసరా పండుగను పురస్కరించుకొని ప్రజలు నూతన వస్త్రాలను ధరించి సాయంత్రం వేళల్లో గ్రామ బొడ్రాయిల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు సోరకాయలను కోసి, జంతు బలులను నిర్వహించి షమీ పూజ చేపట్టారు. షమీ పూజ అనంతరం జమ్మి ఆకు కోసం గ్రామాలలోని ప్రజలు ఎగబడ్డారు. అలాగే ఉప్పరపల్లి గ్రామంలో రావణాసుర వద కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేకంగా తయారు చేసిన రావణాసుర ప్రతిమను దహనం చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ లో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ఆయుధ పూజలు నిర్వహించారు. అలాగే గ్రామాలలో దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువతి, యువకులు పాల్గొన్నారు.



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆదివారం రూ.26 వేల 500 ఆర్థిక సహాయాన్ని అందించారు. సిద్దార్థ గురుకుల హైస్కూల్ లో 2004 వ సంవత్సరంలో పదో తరగతి చదివిన తోటి మిత్రుడు మండల రమేష్ తండ్రి మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. తనతో చిన్ననాడు చదువుకున్న తోటి మిత్రులు అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే అతనికి 26 వేల 500 ఆర్థిక సహాయంను అందచేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు సుంకరి సంతోష్ రెడ్డి, మొగిలి వెంకట్ రెడ్డి, కడారి రమేష్, పోలపోయిన పవన్, ఆయాస్, బోదాసు పూర్ణచందర్, దయ్యాల సదానందం, పల్లకొండ కుమారస్వామి, ఆరె రాజు, ఫయాస్, రేగుల అరుణ్ రాజ్ , కెంచ అనిల్, కుండె నరేష్, చిట్టె కుమార్, మేకల రాజశేఖర్, కొంకాల గౌతమ్, సిద్ద రమేష్, చీర రమేష్, హంస రమేష్, గుంజ అశోక్, బానోత్ మోహన్, బానోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిని కలిసిన పాపయ్యపేట బిఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని పాపయ్యపేట బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, టిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర గౌడ్, బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి గుర్రం రవి, బీసీ సెల్ అధ్యక్షులు బర్ల యాకయ్య, రైతు కమిటీ అధ్యక్షులు మొర్రి కట్టయ్య, రామగోని రవి, బండి రమేష్, మేడి సుధాకర్ గౌడ్, ఆకుల భాస్కర్ గౌడ్ , మరపల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ



ఆత్మకూరు, అక్టోబర్ 13 ,(సూర్య న్యూస్): ఆత్మకూరు మండలం పెద్దాపూర్,పెంచికాలపేట,హౌజ్ బుజుర్గ్,తిరుమలగిరి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.పెద్దాపూర్ గ్రామంలో లకిడే రాజమల్లాజి,జిల్లపెల్లి సాయమ్మ, పెంచికలపేటలో గ్రామంలో... మందపెల్లి చిరంజీవి,హౌజ్ బుజుర్గ్ గ్రామంలో..నీలం స్రవంతి,తిరుమలగిరి గ్రామంలో... కాత్రేవుల సాంబమూర్తి.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గంగ పుత్రుల ఆధ్వర్యంలో జమ్మి పూజలు



నర్సంపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని గంగపుత్రుల సంఘం భాద్యుల ఆధ్వర్యంలో దసరా పండుగా సందర్భంగా జమ్మి పూజకు అయ్యగార్లు శనివారం పూజలు నిర్వహించారు. స్థానిక గంగపుత్ర సంఘం నుండి సంఘ బాధ్యులు మేళ తాళాల తో డప్పు చప్పుళ్ళతో తో జమ్మి చెట్టు ను అంగడి సెంటర్ లోని దసరా ఉత్సవం లో జమ్మి ఆకును అందజేశారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షులు గుంటి సంజీవ ,ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్,చింతల నరేందర్,, జీజుల సాగర్ ,గుంటి కిషన్, మెదరబోయిన శ్రీనివాస్, అంకాల సుదర్శన్,అంకాల మల్లిఖార్జున్ ,కాపరబోయిన రమేష్,, అంబటి కొమ్మాలు,పెద్దపెల్లి కేదారి,శ్రీనివాస్,జీజుల విజయ్, భయ్య నారాయణ,రావుల పెల్లి శ్రీదర్, ఎర్రబోయి రాజశేఖర్, మెరుగు సత్యనారాయణ ,గుంటి శ్రీనివాస్ ,గంగ పుత్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆరాటం





ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం ఆరాటపడుతుందని, కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. ఏటూరునాగారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన గ్రామస్తులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆదివారం డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు ముంచెత్తినప్పు డు వాగు అవతల మీరు ఎంతగా రోదించారో అంతకు మించిన బాధను మంత్రి సీతక్క, నేను అనుభవించామని మీ సంక్షేమం కోసం మంత్రి సీతక్క నిరంతరం ఆరాటపడుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులోనే ఉంటూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. స్వలాభం కోసం గత పాలకులు పనిచేస్తే ప్రజల సంక్షేమం కోసం నేడు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఇచ్చిన హామీలు అమలు మరిన్ని సంక్షేమ పథకాలను సామాన్యులకు, నిరుపేదలకు, అన్ని వర్గాల వారికి చేరువ చేయాలని కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క నిరంతరం ఆరాటపడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# జల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2006-07 సంవత్సరంలో జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా తాము ఒకరినొకరు కలుసుకొని చిన్ననాడు చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, సోమేశ్వర్, సారంగపాణి, శ్రీనివాస్, చారి, శ్రీనివాస్, విజయ, నసీరుద్దీన్, పూర్వ విద్యార్థులు బోడ రమేష్, వంగపండ్ల చిన్నరాజు, పులి రాజ కోటి, దారావత్ బాలు, జక్క రవి, మంచోజు వెంకట్, కాయతోజు ఉపేందర్, కర్రే సాయిబాబా, నగర బోయిన రామస్వామి, భూక్య భాస్కర్, కృష్ణ, మంచాల దేవేందర్, మంద రాజశేఖర్, మంచోజు మనోహర్, జక్క మంజుల, రాసమల్ల స్రవంతి, కేతిరి మౌనిక, దాసరి రమాదేవి, పిల్లల సరిత, అజ్మీర్, అరుణ, రొట్టె స్వాతి, మంద చైతన్య, సట్ల స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

శాయంపేట, అక్టోబర్ 13, ( సూర్య న్యూస్ ): మండల పరిధిలోని 24 గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. శాయంపేటలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై విగ్రహాన్ని ప్రతిష్టించి గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దేవుని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. ఎస్ పి టి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాన్ని స్థానిక తాళ్లకుంట చెరువులో నిమజ్జనం చేశారు.



# గిరి పుత్రులను అభినందించిన మంత్రి సీతక్క

## ఒకే గ్రామంలో నలుగురికి మెడికల్ సీట్లు

## అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసలు

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): ఒకే గ్రామం నుండి ఒకే వంశానికి చెందిన నలుగురు విద్యార్థులు నీట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించగా విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క విద్యార్థులను అభినందించారు. ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని హంలేట్ గ్రామమైన అన్నంపల్లి గ్రామం నుండి ఒకే వంశానికి చెందిన పోరిక సూరజ్, పోరిక సభపతి సౌరబ్ అభయానంద్, పోరిక సాయిరాం, పోరిక కళ్యాణి నలుగురు గిరిపుత్రులు భారత ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటి తెలంగాణ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో స్థానాన్ని సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో ఎంతో ఒత్తిడిని తట్టుకుని కరోనా వంటి పరిస్థితులల్లో కూడా వారియొక్క చదువుని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి క్షణాన్ని వారి విజయానికి బాటలు వేయడానికి కష్టపడి విజయాన్ని సాధించినందుకు వారికీ సీతక్క అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ చిన్నారులందరు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎంతో నిబద్ధతతో పనిచేసి వాటిని త్వరగా ప్రారంభించి అనేకమంది విద్యార్థుల జీవితాలకు వెలుగైయ్యారు ఇవాళ ఈ విద్యార్థుల యొక్క సంతోషంలో మన తెలంగాణ ప్రభుత్వం భాగస్వామి



అవ్వడం చాలా సంతోషంచదగిన విషయం అన్నారు. విద్యార్థుల విజయాన్ని గుర్తించి వారిని ఆశీర్వదించడానికి విచ్చేసిన మన మంత్రి సీతక్క గొప్ప మనసుకి హృదయపూర్వక ధన్యవాదములు అని పేరెంట్స్, విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థుల. ఈ కార్యకమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పోరిక రఘురామ్, పోరిక జయరాం, పోరిక సమ్మయ్య, పోరిక దేవుసింగ్, కుల సంఘ పెద్దలు పోరిక మెహన్ లాల్, పోరిక రఘు, లావుడియా రమేష్, గుగులోత్ రాందేవ్, బానోత్ చందర్, పోరిక సారయ్య, సభవత్ రాజు, హిమ బిల్డర్స్ ఓనర్ పోరిక హిమ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఆయుధ పూజ



వరంగల్ క్రైమ్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం అయుధ పూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ఆయుధ బండాగారం వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో దుర్గామాత కు, ఆయుధాలకు సిపి పూజలు నిర్వహించారు. అనంతం కార్యాలయం ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి అధికారులకు , సిబ్బంది కి శమీ ప త్రాలను అందచేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవి ధంగా సిపి అంబర్ కిషోర్ ఝా యటి విభాగంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ డిసిపి రవీందర్, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ , అనంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సితారెడ్డి, ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## రజక విద్యాభవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నాయిని

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, హైకోర్టు జడ్జి

హన్మకొండ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం





హనుమకొండలోని 10, 31వ డివిజన్లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేస్తున్న రజక విద్య భవన్ నిర్మాణానికి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, తెలంగాణ హైకోర్టు జడ్జ్ అన్నేశ్వరపు సురేందర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని రజకులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చీకటి ఆనంద్ ,సత్తు రమేష్, ఎల్లయ్య, చీకటి వీరస్వామి, మీర్జా అజీజుల్లా బేగ్, కే కృష్ణ, మంద రాకేష్, ఏఈ అజీజ్ పాల్గొన్నారు.

# వేదజ్యోతిష వాస్తు పండితులు శ్రవణ్ శాస్త్రికి సన్మానం

నెక్కొండ అక్టోబర్ 13: వరంగల్ జిల్లా నెక్కొండలో ఆదివారం ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా సన్మానం చేశారు. ఇటీవల తమిళనాడులోని తిరువన్నామలైలో బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డు అందుకున్న శ్రవణ్ శాస్త్రిని చిన్ననాటి మిత్రులు శాలువా కప్పి సత్కరించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డును,





అంతకుముందు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన సదస్సులో జ్యోతిష వాస్తు బ్రహ్మ బిరుదును అందుక కోవడం ఈ ప్రాంతానికి గర్వ కారణమని నెక్కొండ రామాలయంలో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రశంసించారు. కొంతకాలంగా వేద జ్యోతిష వాస్తు రంగాలలో రాణిస్తున్న శ్రవణ్ శాస్త్రి రంగాలలో నిషిత పరిశీలన చేసి అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అవార్డులు అందుకున్న చిన్ననాటి మిత్రుడు శ్రవన్ శాస్త్రిని నెక్కొండ



సొసైటీ చైర్మన్ మారం రాము దంపతులు, బార్ అసోసియేషన్నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ దంపతులు, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త ,సీనియర్ నాయకులు తాటిపెల్లి శివకుమార్ దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు గన్ను సత్యం దంపతులు తదితరులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు బివిఎన్ శాస్త్రి, శ్రీ సీతారామంజనేయ స్వామి దేవాలయం అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేష్, శ్రీ రామలింగేశ్వర సేవా సమితి అధ్యక్షులు డింగరి శేషపవన్ కుమారాచార్యులు, మార్త లక్ష్మ ణ్ ,గుండం రాజు, మూడిదేని కమలాకర్, ఐల విజయ్ తదితరులు పాల్గొన్నారు



## మండలంలో ఘనంగా దసరా వేడుకలు

### గ్రామ దేవతలకు, జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు

గణపురం అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: మండల వ్యాప్తంగా దసరా వేడుకలు ఆనందొ త్సవాల మధ్య జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచం ద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం గ్రామదేవతల వద్ద కుల పెద్దలు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం సీత రామచంద్రస్వామి లక్ష్మణుల ఉత్సవమూర్తులతో భారీ ఊరేగింపుగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు చేరుకొని జమ్మి చెట్టు వద్ద వేద పండితులు గోవర్ధన శ్రీనివాసచార్యులు, కోట గుళ్ళు అర్చకులు జూలపల్లి నాగరాజు లు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పూజా కార్యక్రమాల్లో స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులు జమ్మి చెట్టు వద్ద పత్రాలను సేకరించుకొని ఆనందంగా ఇంటికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుర ప్రముఖులు యువకులు పాల్గొన్నారు.

## జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2006-07 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపి చేష్టలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కారుపోతుల విజయకుమార్, ఈగ హరిప్రసాద్, వరంగంటి సంతోష్, నరిగె శివరాజు, బొజ్జ విజయ్, ముదురు రమేష్, ఉప్పుల స్వామి, కూస అనిల్ కుమార్, బండారి బిక్షపతి, రాజ్ కుమార్, దేవి, మంజుల, అడుప మహేష్, కాసుల రాంబాబు, ననుమాస రమేష్, పూర్వ విద్యార్థులు క్రాంతి, తరుణ్, గొట్టె ప్రవీణ్, చిరంజీవి, కుండె చైతన్య, కోరె మమత, తదితరులు పాల్గొన్నారు.


# మాదిగలపై కుల వివక్ష తగదు

### ఎంఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ

చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): మాదిగల పై కుల వివక్ష తగదని ఎంఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగలు అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా మాదిగల పై కుల వివక్షత కొనసాగుతూ వస్తుందన్నారు.గ్రామంలో ఉన్న మాదిగల ఇళ్లల్లోకి రెడ్డి కులస్తులు వచ్చి మరి ఇళ్లలోకి చొరబడి మహిళలను, యువకులను కులం పేరుతో తిట్టడమే కాకుండా దాడి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. గ్రామంలోని కట్కూరి రాజిరెడ్డి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, దొనకొండ కర్నాకర్ రెడ్డి ల ఆగడాలు గ్రామంలో విచ్చల విడిగా చెలరేగి పోతున్నాయన్నారు. గతంలో వీరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్నప్పటికి చైతన్యవంతమైన ప్రశ్నించే తత్వం ఉన్న మాదిగలపై కులం పేరుతో దూషించడమే కాకుండా ప్రత్యక్షంగా దాడులు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయం పై పోలీసు అధికారులు గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి దాడులు అరికట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా



నాయకులు చిన్నపెల్లి రవి మాదిగ, చిలపాక యాకన్న, చిలపాక మొగిలి, బరుపట్ల వీరేశం, బొమ్మెర నరేందర్, చిలపాక బాబు, మంద చేరాలు, నవిండ్ల కొమ్మాలు, నవిండ్ల అనిల్ గూడేల్లి రాజు, కట్ల రాము, నవిండ్ల ప్రవీణ్, నవిండ్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## చాగల్లు గ్రామంలో ఘనంగా దుర్గామాత నిమజ్జన కార్యక్రమం

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్13,మేజర్ న్యూస్(సూర్య): దేవిశరన్నవ రాత్రులలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలోని పద్మశాలి కాలనిలో ప్రతిష్టించి న దుర్గమాత నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం పురోహితుల వేదమంత్రాల నడుమ భక్తులతో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దుర్గమ్మతల్లికి చాగల్లు గ్రామ వీధుల్లో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కోలాటాలు, డీజే పాటలతో గర్బ ఆడుతూ చెరువు వద్దకు తీసుకెళ్లి అమ్మవారిని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు దోమల రమేష్, ఉపాధ్యక్షుడు చుంచు అశోక్, సభ్యులు చింతకింది సుధాకర్, దోమల సురేష్, వేళ్ళ శ్రీకాంత్, దోమల అరుణ్, గాడి పెళ్లి సోమేశ్, సామల సతీష్, గూడెల్లి రాజేష్, సామల రాజు, గాడిపల్లి నాగరాజు, చింతకింది సాయికిరణ్, వైట్ల రమేష్, గుజ్జరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా కు నివాళులు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు




వరంగల్ ప్రతినిధి అక్టోబర్13 మేజర్ న్యూస్(సూర్య): ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మానవ హక్కుల నేత,రచయిత ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా కు నివాళులర్పించారు.ఖిలా వరంగల్ మండలం అమరవీరుల స్తూపం సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అసంఘటిత కార్మిక సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు హజరై ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సుద్దాల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజాస్వామిక సాప్నికుడు 90% అంగవైకల్యం ఉండి కూడా ప్రజా ఉద్యమాలకు దిక్సూచి అన్నారు.9సంవత్సరాలు జైల్లో నిర్బంధించబడి అనేక మైన బాధలుపడుతున్న అతని పై కేంద్ర ప్రభుత్వం అబద్ధం కేసులు పెట్టి బెయిల్ కూడా ఇవ్వకుండా జైల్లో చంపాలని కుట్రలు కూడా చేసింది అన్నారు. ఆయన భార్య కూతురు సహచరులు చేసిన న్యాయ పోరాట ఫలితం వల్ల ఈ సంవత్సరమే విడుదలయ్యారు. శ్రామిక వర్గ ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ డాక్టర్ జి ఎన్ సాయి బాబా నిన్న రాత్రి 8:30 నిమిషాలకు నిమ్స్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు.ఆయన మరణం శ్రామిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నాము అని తెలిపారు.ఆయన ఆశలు కొనసాగించాలని పీడిత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో మైదం బాబు, శ్యాంసుందర్, మైదం పాణి సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా అధ్యక్షుడు బైరబోయిన ఐలయ్య ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు, కాంపల్లి రాజన్ బాబు, ఆకుల కుమారస్వామి, రమేష్,రవి, నలగంటి ప్రేమ్ సాగర్, గజ్జ చందు సోషల్ మీడియా కన్వీనర్ , బెల్లంకొండా కరుణాకర్ఎండి అక్బర్,సీపీఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు

### స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

గణపురం అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ తొలి శాసన సభా ఎతి, ప్రస్తుత శాసన మండలి బీఆర్ఎస్ పక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిరికొండ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు మాజీ స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కొనియాడారు. శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ పక్షనేతగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిరికొండ మధుసుదనాచారికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరగాని కుమారస్వామి,డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, రత్నం రవి, కట్ల శంకరయ్య, తంగెళ్లపెల్లి వెంకట్, సూర్యదేవర కార్తిక్, ఆజుల తిరుపతి, పాసికంటి రామకృష్ణ, తాళ్లపెల్లి సాయి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, వీర్ల సారయ్య, రమణాచారి, జట్టి కిరణ్, నగావత్ కిషన్, పబ్బ రాము, పోశాల రాజు, హరిప్రసాద్, జన్ను ప్రియాసన్, బుర్ర భాస్కర్, పెద్దోజు భార్గవ్, గునగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కర్కపల్లిలో.... జిల్లా నాయకులు మూల యాకయ్య, జట్టి కిరణ్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల రవీందర్, జయశెట్టి రామ్ నరసయ్య , భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో... బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోల రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరగాని కుమారస్వామి, అల్లూరి చిన్న శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఎండీ రజియా, రేపాక రాజేందర్, దొంగల సుధాకర్, ఈర్ల రాజు,



మెరుగు శ్రీకాంత్, దొడ్డె బాబు, పొనగంటి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## సొంత గ్రామంలో దసరా వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి (అక్టోబర్ 13 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలో తన ఆనవాయితీ ప్రకారం సొంత గ్రామం పర్వతగిరి లోని దసరా వేడుకలను ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఊరంతా కలియ తిరుగుతూ అందరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయతను తో పలకరించారు . యువతి యువకులతో సెల్ఫీలను దిగారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో పాల్గొని జమ్మిపూజ కూడా నిర్వహించారు ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టిన తదుపరి గ్రామంలో ఇద్దరు కలిసి నడుస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు వెళ్లా రు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు కోనే సంపత్ మాడుగుల రాజు రంగు కుమార్ మెరుగు వెంకటేశ్వర్లు గుట్ల కిష్టయ్య పరిగెల విజయ బొట్ల భాస్కర్ చీదురు బిక్షపతి నాగుల బాబు కంటే ఏకాంతం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మండల కేంద్రంలో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**పురవీధులగుండా భారీ ఊరేగింపు**

**గణప సముద్రంలో అమ్మవారి నిమజ్జనం**

గణపురం అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దుర్గామాత శనివారం రాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పురవీధుల్లో ఆనందోత్సవాల మధ్య ఊరేగింపు కొనసాగింది. గత తొమ్మిది రోజులుగా అర్చకులు వినయ్ దుర్గామాత మండపాల వద్ద శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. శనివారంతో శరన్నవరాత్రులు ముగియడంతో భక్తులు గణపసముద్రం సరస్సులో నిమజ్జనం చేశారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.



## ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకల




టేకుమట్ల అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ తొలి సభాపతి, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదానాచారి జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు, మండలం లోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచ పేల్చి, జై సిరికొండ జై జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. జన్మదిన వేడుకలు నిర్వహించిన ఆనంతరం. మధుసూదనా చారి ప్రతిపక్ష నేతగా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా టేకుమట్ల మండలం నుంచి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వాహనాల్లో తరలివె ల్లి, మధుసూదనా చారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . మధుసూదనా చారి తన జన్మదిన సందర్భంగా టేకుమట్ల మండలంలోని బుర్న పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన సందర్భంగా జన్మదిన వేడుకలను గ్రామస్తులు జరుపుతున్నారు. ఈ బస్సు భూపాలపల్లి జిల్లా కేంద్రం తో పాటు, కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు బుర్నపల్లి మీదుగా రోజు నడుస్తుంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, బి ఆర్ ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ళ రామకృష్ణగౌడ్, కొలిపాక రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, నాయకులు బొడ్డు సదానందం, బిల్లకంటి ఉమేందర్రావు, నేరేళ్ళ శ్రీనివాస్, చేరాలు, వెలిశెట్టి సురేష్, మహేష్, జెట్టి మహేందర్, జక్కుల కిరణ్, మారం లింగా రెడ్డి, బందెల నరేష్, మామిండ్ల ఎల్లస్వామి, ఓదెల రాజు, నిమ్మల స్వామి, నాగరాజు, రజినికర్, కోటి, అఫ్జల్, నర్సింగారావు, చంద్రయ్య, రమేష్, వరదచారి, వేణు పాల శంకరి అభిరాజు అనవేనా రమేష్ తోట సాగర్ దేవేందర్ గట్టు రవి మొగిలి రాజు నేరెళ్ల చరణ్ గౌడ్ . పెసరుగొండ లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# ముగిసిన దేవి శరన్నవరాత్రి వేడుకలు

**ఘనంగా అమ్మవారి పల్లకి సేవ- నిమజ్జన శోభాయాత్ర**

నెక్కొండ అక్టోబర్ 13: నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి.



ఈనెల 3 నుండి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు కన్నుల పండుగగా సాగాయి. ఉదయం సాయంత్రం వేళల్లో అమ్మవారికి నిత్య పూజ చేసి తొమ్మిది రకాల అలంకారాలలో కొలిచిన భక్తులు ఆదివారం గంగమ్మ ఒడిలో దుర్గమ్మను నిమజ్జనం చేశారు. ఉదయం ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో ఉద్వాసన పూజ జరిపి అబబ్రుత స్నానం జరిపి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, మహదాశీర్వచనం చేశారు. అనంతరం పల్లకి సేవ సాగింది. ఆలయం చుట్టూ అమ్మవారిని పలికిలో ఊరేగించి పంచలోహ మూర్తికి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం అమ్మవారిని గ్రామ వీధుల గుండా నిమజ్జనం కొరకు ఊరేగించారు. మహిళలు కోలాట నృత్యాలతో అమ్మ వారిని





సాగనంపారు .ఈ శోభ యాత్ర లో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

### మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు

### ప్రశాంతంగా నిమజ్జనం

పరకాల, అక్టోబర 13, మేజర్ న్యూస్ (సూర్య), దేవి శరన్నవరా త్రులను పురస్కరించుకొని గత తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దేవి





దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఆదివారం పరకాలలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పరకాల పట్టణంలో శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీకనకదుర్గమ్మ , మదన పోచమ్మ దేవాలయంలో, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో, శివాలయం తదితర ప్రాంతాలలో దుర్గామాత లను ప్రతిష్ఠించి తొమ్మది రోజుల పాటు అంగ రంగ వైభవంగా పూజ కార్యక్రమాలు



నిర్వహించారు. ఆదివారం భక్త జనం మంగళ హారతులతో స్వాగతం పలుకగా పురువీధుల గుండా ఘనంగా శోభాయాత్ర నిర్వహిస్తూ అంగ రంగ వైభవంగా చెరువు వద్ద కు తీసుకెళ్లి ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు



పరకాల, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య), పరకాల పట్టణంలో ఆది వారం తెలంగాణ తొలి సభాపతి, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూ దనాచారి జన్మదిన వేడుకలు పరకాల స్వర్ణ కార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వంగళ కోటేశ్వర్, ఎస్వి కళాశాల అధినేత డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారి, స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి తొగిటి శంకరాచారి, మాజీ కౌన్సిలర్ కందుకూరి వేణుగోపాలమూర్తి, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఈత వచ్చినా తప్పని గండం

టేకుమట్ల అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : సరదాగా ఈత కొట్టేందుకు చలివాగులో దిగిన ఓ ఇద్దరి వ్యక్తులకు ఈత వచ్చినప్పటికీ గండం తప్పలేదు ఈత కొడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి సొల్లేటి రాములు (48), గీస హరీష్ (25) లు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన ప్రకారం మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి రాములు, గీస హరీష్, గంపల సుధాకర్, దార హరీష్, గంపల కార్తీక్ కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా చలివాగు స్నానాలు చేయడానికి వచ్చారని, ఈత కొట్టడానికి సొల్లేటి రాములు, గీస హరీష్, గంపల సధాకర్, దార శేషు, దార అఖిల్, గంపల కార్తీక్, సొల్లేటి రాకేష్ లు సరదాగా టేకుమట్ల రాఘవ రెడ్డి పేట చలివాగులో ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు







చలివాగులో ఉన్న కయ్యలో ( లోతైన నీటిలో) మునిగి సొల్లేటి రాములు, గీస హరీష్ నీటిలో మునిగి పోయారని వారితో ఈతకు దిగిన వ్యక్తులు తెలిపారు. కాగా సొల్లేటి రాములు వెల్లంపల్లి గ్రా మపంచాయతీలో ( మల్టీ పర్పస్ వర్కర్ ) గా విధులు నిర్వహి స్తున్నాడని మృతుడు రాములు కు కుమారుడు రాకేష్,కూతురు మానస, భార్య సారక్క ఉన్నారు. మృతులు ఇరువురు వెల్లంపల్లికి గ్రామానికి చెందినవారు కాగా పండుగ పూట వెల్లంపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న వెల్లంపల్లి గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి బోరున విలపించారు. ఘటనస్థలిలో మృతుల బంధువుల, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ : పరకాల పట్టణంలో విజయదశమి వేడుకలు శని వారం భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. బొడ్రాయి వద్ద కార





్యక్రమం నిర్వహించిన అనం తరం శ్రీ చెన్నకేశవాలయం నుండి రాముల వారి విగ్రహాన్ని రథం పై శ్రీ కుంకుమే శ్వర స్వామి దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడే జమ్మి పూజ చేసి పశువుల సంత ఆవరణంలో ఏర్పాటు చేసిన రావణసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకలను తిల కించేందకు ప్రజలు తరలి వచ్చారు. ముఖ్య



అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ దసరా పండుగ అంటేనే చెడు పైన మంచి విజయానికి సంకేత మన్నారు. అనం తరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ లు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మి చెట్టు నుంచి జమ్మి ఆకులు సేకరించి స్నేహితులు, బంధువులకు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమ్మి ఆకులను తల్లిదండ్రులు, పెద్దలకు ఇచ్చి వారి ఆశీస్సులు పొందారు.

# సనాతన ధర్మం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తోంది

**శ్రీరాముని చరిత్ర అన్నదమ్ములు, తల్లిబిడ్డలు, భార్య భర్తల బంధం తెలుపుతుంది**

**ప్రపంచ దేశాలకు భారతదేశం ప్రయోగశాల**

**రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్ వాంకుడోతు జ్యోతి**

**ములుగులో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో వైభవంగా రావణాసురవధ**

**రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి కన్నయ్యలాల్**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): వేల ఏళ్ల చరిత్ర కలిగిన భారతదేశ సనాతన ధర్మంతో కుటుంబ వ్యవస్థ బలోపేతమవుతోందని, దేశ నలుదిక్కుల వ్యాపించిన రామాయణంలోని శ్రీరాముని చరిత్ర అన్నదమ్ములు, తల్లీబిడ్డలు, భార్యాభర్తల అనుబంధనాలను తెలియజేస్తోందని రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్, ఉపాధ్యాయురాలు వాంకుడోతు జ్యోతి అన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశం ప్రయోగశాల అని, విదేశీ సంస్కృతితో విచ్ఛిన్నమవుతున్న దేశాల్లో భారత సంస్కృతీ, సంప్రదాయాలు చుక్కానిగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగులోని సాధనా స్కూల్ సమీపంలో ధర్మజాగరణ సమితి ఉత్సవ సమితి అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసురవధ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వాంకుడోతు జ్యోతితోపాటు ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి టి.కన్నయ్యలాల్ హాజరై రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త జ్యోతి మాట్లాడుతూ దేశ సంస్కృతిని కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న దేశంలో పాశ్చాత్య సంస్కృతి ఆనవాళ్లతో నేరాలు పెరుగుతున్నాయన్నారు. హైందవ ధర్మం శాస్త్రీయతను మేలవించుకొని ఉంటుందని, ప్రతీ విషయంలో సైన్స్ కనిపిస్తుందన్నారు. భారతదేశంలోని పంచభూతాల్లోనే ధర్మం విలసిల్లుతోందని, గాలి, నిప్పు, నీరు, భూమి, ఆకాశం మనిషి ఏవిధంగా జీవించాలో నేర్పుతాయన్నారు. తల్లిదండ్రులు ఆధునిక సమాజంలో పోటీ కోసం మూలాలను విస్మరించి కన్నబిడ్డలకు నేర్పకుండా వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో వీరులు దేశం కోసం, ధర్మం కోసం, ఈ మట్టి కోసం తపించి త్యాగాలు చేసిన మూలాననే స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని స్పష్టం చేశారు. చంటి బిడ్డకు ఏదైనా అయితే వైద్యులకు కూడా అంతుపట్టని రోగం కన్నతల్లి ప్రేమతో నయమవుతుందని కొనియాడారు. భారతీయ స్త్రీ అంటేనే మాతృత్వం మేళవించి ఉంటుందని, పురాణాల్లోని ఓ కథను వివరిస్తూ అన్నలో తండ్రిని, వదినలో తల్లిని చూసుకునే గొప్ప సంస్కృతిలో ఉన్నామన్నారు. రామాయణం, మహాభారతం, భాగవతాలను ప్రతీ ఒక్క విద్యార్థికి తెలిపితే భారతదేశంలో నేరం అనేదే జరుగదని జ్యోతి పేర్కొన్నారు. కాకిలోని ఆపదలో స్పందించే గుణాన్ని చూసి మనిషి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. అదేవిధంగా మనిషి బాహ్య స్వరూపాన్ని బట్టి కాకుండా అంతరంగా ఉండే మంచి గుణాన్ని తెలుసుకోవాలన్నారు. మంచిపై చెడు సాధించిన విజయంగా జరుపుకునే దసరా ఉత్సవంలో పరస్త్రీ వ్యామోహంతో రావణుడు రాక్షసుడయ్యాడని, ఆ చరిత్ర ద్వారా మనిషి ఎంతో నేర్చుకొని వసుదైవ కుటుంబం కోసం కృషి చేయాలన్నారు. చెడు ఆలోచనలు ఉంటే ఖర్మానుసారం వెంటనే ప్రతిఫలం ఉంటుందన్నారు. యువత చేతుల్లోనే సమాజం అందంగా తీర్చిదిద్దుకోవచ్చని, ఒక్క తల్లి మాత్రమే అలాంటి మంచి భారత పుత్రులను తయారు చేయగలదని వ్యాఖ్యానించారు. అలాంటి తల్లుల శిక్షణలోనే శివాజీ మహరాజ్, రాణాప్రతాప్, తదితర మహావీరులు చరిత్రలో నిలిచారన్నారు. సమాజంలో స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని,



చిన్ననాటి నుంచి పిల్లలకు నేర్పాలన్నారు. తల్లి, చెల్లి, భార్య, కూతురు ఇలా వారి మధ్య భేదాలను తెలియజేస్తూ సోదర భావంతో మెలిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా రెండు గంటలపాటు బాణాసంచా మోతలతో ములుగు పట్టణం శోభాయమానంగా వెలుగొందింది. మల్లెపందిరి, నాగుపాము బుసకొట్టుట, రావణాసుర వధతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ములుగు జిల్లాకు చెందిన బీట్ బాక్సర్ పొన్నం రాణా ప్రతాప్, బొమ్మతో మిమిక్రీ చేసిన ప్రతీక్, మ్యూజిక్ డైరెక్టర్ పూర్ణాచారి, రేలా విజయ్ పాటు, కూడిపూడి నృత్యాలు ఆటాపాటా భక్తులను అలరించాయి. అయితే భారీ వర్షం శనివారం సాయంత్రం రావణ వధకు అంతరాయం కలిగించగా వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సుమారు 20వేల మంది భక్తులు హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్ రావు, శాశ్వత కమిటీ సభ్యులు బండారు రఘు, కన్నోజు సునీల్, కొండి రవీందర్, సముద్రాల రఘు, బాదం ప్రవీణ్, తిరుమల రవిందర్, కొత్తపల్లి బాబురావు, సానికొమ్ము శ్రీనాథ్ రెడ్డి, సానికొమ్ము వినీత్ రెడ్డి, తుమ్మ పిచ్చిరెడ్డి, గండ్రత్ శ్రీధర్, ఇమ్మడి ఒదెలు, నగరపు రమేష్, కంబాల రవి, శీలం మధు, పెట్టెం రాజు, సల్లగొండ పద్మాకర్ రెడ్డి, పి.అనిల్, భూక్య జంపన్న, గంగిశెట్టి శ్రీనివాస్, మాదరి వంశీ, బీస రమేష్, గండ్రత్ శ్రీనివాస్, పైడిమల్ల రంజిత్ కుమార్, మాదం కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు చెలుమల్ల రాజేందర్, సుతారి సతీష్, గాదం దేవేందర్, అనుముల సురేష్, గందె రాజు, కొత్త సురేందర్, మాదరి జనార్ధన్, పొద్య కుమార్, ఎల్కతుర్తి శ్రీహరి, పొద్య చంటి, జర్పుల పవన్, మేడుదుల మమన్, బైకాని రాజశేఖర్, గుగ్గిళ్ల సుజన్, ముకులోతు శరత్, నేతావత్ సుధాకర్, గండ్రకోట విష్ణు కుమార్, సూర్యదేవర విశ్వనాథ్, చంద్రమౌళి, తమ్మిశెట్టి అరుణ్, నాగరాజు, భూక్య కళ్యాణ్, సుధీర్ రాథోడ్, ఉప్పుల వంశి, ప్రభు, 70 మంది శాశ్వత, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







## మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామికి ఘనసన్మానం

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలోస్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నుకోబడి నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న మాచర్ల కుమారస్వామిని ఆదివారం మాచర్ల బ్రదర్స్ శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాచర్ల రంజిత్ మాట్లాడుతూ తమ వంశంలో తమ పెద్ద అన్న కుమారస్వామిని వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ప్రకటించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల యాదయ్య గౌడ్, ఎల్ల గౌడ్, సత్తయ్య గౌడ్, మొగిలి గౌడ్, సారయ్య గౌడ్, ఉప్పలయ్య గౌడ్, సాయి గౌడ్, (మాచర్ల బ్రదర్స్) రాజు ప్రవీణ్ సుమన్, హరీష్, రంజిత్, శేఖర్, భాను, రంజిత్ సతీష్, చందు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ రెడ్డి లింగారెడ్డి, ఆర్ఎంపి ఉడుత బిక్షపతి, ఆకుల కృష్ణంరాజు, హరీష్ రెడ్డి, ఉబ్బని నవీన్, పగిడిపల్లి వెంకటేష్, ఆకుల చంద్రమౌళి, వంగపండ్ల సురేష్, నిపున్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



## మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు

గోవిందరావుపేట, అక్టోబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య) : నవరాత్రులు భక్తుల నుండి విశేష పూజలను అందుకున్న దుర్గామాత నిమజ్జనం ఆదివారం జరిగింది. మండల వ్యాప్తంగా ఆదివారం నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అశేష భక్తజనం మంగళ హారతులతో స్వాగతం పలుకగా వందలాదిమంది డ్రెస్ కోడ్ తో మహిళలు, చిన్నారులు కోలాటాలు ఆడుతూ దుర్గామాత శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రను చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తి పాటలతో కోలాటాలతో నిమజ్జనం వరకు శోభాయాత్ర కొనసాగింది. పసర సీఐ గద్ద రవీందర్, ఎస్సై అచ్చ కమలాకర్ లు తమ సిబ్బందితో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర పూర్తయ్యే వరకు బందోబస్తు నిర్వహించారు.



# వైభవంగా దసరా వేడుకలు



## జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు

చిట్యాల, అక్టోబర్ 13, మేజర్: మండలంలోని పలు గ్రామాల్లో దసరా వేడుకలను శనివారం ఆయా గ్రామాల నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఆయుధ పూజ నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాలలో దసరా వేడుకలను డప్పు చప్పుల మధ్య కోలాహలం నడుమ ర్యాలీలు నిర్వహించి ప్రత్యేక స్థలాలలో ఏర్పాటు చేసిన వేడుకలలో జమ్మి చెట్టు కు వేద పండితులు మంత్రోచ్ఛారణ పూజలు నిర్వహించారు. దసరా వేడుకలకు వచ్చిన ప్రజలకి పత్రి ప్రసాదం పంచి పెట్టారు. జమ్మిపూజ నిర్వహించి బంధువులకు, స్నేహితులకు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ హనుమాన్ దేవాలయం సమీపంలో చింతలపల్లి ఆలయంలో సమీపంలో నిర్వహించిన దసరా వేడుకలో స్థానిక సీఐ మలేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమారు లు పాల్గొని పూజలు చేశారు. అనంతరం సీఐ చేతుల మీదుగా రావణుడి చిత్ర పటాన్నిదహనం చేసారు. మండలం పలు గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు మినహా దసరా వేడుకలు ప్రశాంతంగా జరిగాయి.





## జమ్మి కొమ్మ వద్ద జనగణమన...!

**దసరా వేడుకల్లో అక్కల్ చెడ గ్రామంలో**
**జాతీయ గీతాన్ని ఆలపించిన గ్రామస్తులు**
**గత కొన్నేళ్లుగా ఆచారంగా వస్తుందని**
**చెబుతున్న గ్రామస్తులు, గ్రామ పెద్దలు**



చెన్నారావుపేట అక్టోబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): దసరా వేడుకల్లో జమ్మి కొమ్మ వద్ద జాతీయగీతమైన జనగణమనను ఆలపించిన సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. దసరా వేడుకలను పురస్కరించుకొని జమ్మి చెట్టు వద్ద గ్రామస్తులు, దసరా వేడుకల నిర్వాహకులు వేద పండితుల మంత్రొచ్చారణల నడుమ షమీ పూజ నిర్వహించాల్సి ఉంటుంది. కాని గ్రామంలో అర్చకులు, వేద పండితులు ఎవరూ లేకపోవడంతో శనివారం నిర్వహించిన దసరా వేడుకల్లో భాగంగా గ్రామస్తులు, దసరా వేడుకల నిర్వాహకులు జమ్మి కొమ్మను ఏర్పాటుచేసి జాతీయగీతమైన జనగణమనను ఆలపించారు. అనంతరం జమ్మి కొమ్మకు ఉన్న జమ్మి ఆకులను ఎగబడి మరీ జనం తెంపుకున్నారు. ప్రతి దసరా వేడుకల్లో జమ్మి కొమ్మ వద్ద జాతీయ గీతమైన జనగణమనను పాడడం గత కొన్నేళ్లుగా ఇక్కడ ఆచారంగా వస్తుందని గ్రామస్తులు, గ్రామ పెద్దలు తెలిపారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు



శాయంపేట, అక్టోబర్ 13,(సూర్య న్యూస్ ) :మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో శనివారం దసరా ఉత్సవాల ఘనంగా నిర్వహించినారు.దసరా వేడుకల అనంతరం శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవమూర్తులను డప్పు చప్పుళ్ళ మధ్య గ్రామపురవీధుల గుండా ఊరేగిస్తూ హరిజనవాడలోని జమ్మి చెట్టు వద్దకు తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రదక్షిణాలు చేసి జమ్మి పూజ నిర్వహించినారు. పూజ అనంతరం అర్చకులు జమ్మి ఆకులను కంకణాలను అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి భక్తులకు పంచారు .స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి,గట్ల భగవాన్ రెడ్డి,వంగల పరమేశ్వర్, వలపదాసి వెంకటరమణ,బాసని మధుసూదన్, మామిడి భరత్ కుమార్, గొట్టిముక్కల రమేష్ ,ఫైండ్లరమేష్, పాడి సమ్మిరెడ్డి,వినుకొండ శంకరాచారి,భాసాని సదాశివుడు, చంద్రమౌళి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో జడల్ పేట అందుకు తండా గ్రామాలలో మధుసూదన చారి జన్మదిన వేడుకల సందర్భంగా కేకు బాణా సంచా కాల్చి,కేకు కోసి స్వీట్లు ను పంచి పెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సిరికొండ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సంక్షేమం అందజేస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు చింతల రమేష్, జన్నె యుగేందర్, పువ్వాటి హరికృష్ణ, వీణవంక శ్రీదేవి, బోళ్ల చందు, ఉప్పుల కిరణ్, గురుకుంట్ల కిరణ్, కోడెల రాజమల్లు, సదానందం, చిదిరాల సరోజన, మైదం కరుణ, పిట్టల రాజమౌళి ముసాపూరి రవీందర్, రాయిని శ్రీకాంత్, సంగ రాజేందర్, భూక్య రాజు, అజ్మీరా కళ్యాణ్ సింగ్, దాసరి తిరుపతి, పాకాల వీరారెడ్డి, బొమ్మనపల్లి సమ్మిరెడ్డి, బొట్ల రవీందర్, కాట్రేవుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కక్ర గురువు రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున 14 సంవత్సరాల విభాగంలోని క్రికెట్లో సెలెక్ట్ అవడంతో ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి లో జరిగే పోటీలో పాల్గొనబోతున్నాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. పిఈటి ఉపాధ్యాయులు డాక్టర్ కోడెపాక శంకరయ్యను అభినందించారు. ఈ సందర్భంగా పిఈటి ఉపాధ్యాయులు శంకరయ్య మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో తమ విద్యార్థి పాల్గొనడం గర్వకారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, కుమారస్వామి, అన్నాదేవి, శ్రీధర్ బాబు, సంతోష్ కుమార్, బుచ్చన్న, శోభారాణి, కొముర‌య్య, హేము, జ్యోతి, వసీం సుల్తానా పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



వరంగల్ ప్రతినిధి అక్టోబర్13 మేజర్ న్యూస్(సూర్య); యువకుడిని సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ఆసిప్.కరీమాబాద్, ఉర్సు రంగ లీల మైదానం లో శనివారం రాత్రి జరిగిన దసరా ఉత్సవాలలో క్యూ లైన్ లో రద్దీ ఎక్కువ కావడంతో క్యూ లైన్ లో ఒత్తిడికి సృహ తప్పి కింద పడిపోయిన యువకుడుని సీ పి ఆర్ పి చేసి ప్రాణాలు కాపాడిన వరంగల్ టాస్క్ ఫోర్స్ భాగానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఆసిప్.అసిప్ ను వరంగల్ నగర్ ప్రజలు, యువకుడి కుటుంబ సభ్యులు,తదితరులు అభినందించారు.

## చెడుపై మంచి విజయం సాధించిన రోజు

### స్టేషన్ ఘనపూర్ సిఐ జె.వేణు



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య):చెడుపై మంచి విజయం సాధించిన రోజు విజయదశమి అని సీఐ జె. వేణు అన్నారు.దసరా పండుగ సందర్భంగా శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో సీఐ వేణు ఆధ్వర్యంలో పండితులు శ్రీనివాస్ శర్మ వేద మంత్రాల నడుమ శనివారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టపరిధిలో పనిచేయాలన్నారు.ప్రజల్లో శాంతిని నెలకొల్పుటతో పాటుశాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీసు వారు ఎల్లవేళలా కృషి చేస్తారని తెలిపారు.దసరా పండుగ సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లు వినయ్ కుమార్,రమేష్, ఏఎస్సై రాజమౌళి,హెడ్ కానిస్టేబుల్ రవీందర్,శ్రీనివాస్, సంజీవ్, శంకర్,ముగ్దుమ్ ,సంతోష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బచ్చన్నపేట మండల వ్యాప్తంగా

# ఘనంగా దసరా వేడుకలు



### పోచన్నపేట లో రావణ వద నిర్వహించిన గ్రామస్థులు

బచ్చన్నపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రజల అత్యంత వైభవంగా జరుపుకునే దసరా పండగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలో 26 గ్రామాల్లో పండగ సందర్భంగా వివిధ ఆలయాల వద్ద ,బొడ్రాయుల వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు జమ్మి షమీ పూజ నిర్వహించి జమ్మి చెట్టు





విశిష్టతను ప్రజలకు తెలియచేసారు.శమీ పూజ అనంతరం గ్రామస్తులు జమ్మి ఆకులు తీసుకుని ఒకరికొకరు అలాయ్ బలాయ్ చేసుకుంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అలాగే పోచన్నపేట గ్రామంలో రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రంలో ఎస్సై హమీద్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆయుధ పూజ నిర్వహించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

శాయంపేట,అక్టోబర్ 13,( సూర్య న్యూస్) : తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గుర్రం రవీందర్, నిమ్మల మహేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి స్పీకర్ గా రాష్ట్రానికి ఎంతో సేవ చేసారని,తెలంగాణ ఉద్యమ సమయంలో ముందుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన మహానీయుడిని కొనియాడారు. ఆయమకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి ఆరోగ్యంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోతు రమణారెడ్డి, బగ్గి రమేష్, ఆజ్మీర జోయ్, ఎండి రాజ్ మహమ్మద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సిరికొండ కు శుభాకాంక్షలు తెలిపిన మాజి ఎమ్మెల్యే

వరంగల్ ప్రతినిధి అక్టోబర్13 మేజర్ న్యూస్(సూర్య): శాసనమండలి ప్రతిపక్ష నేతగా పదవి బాధ్యతలు స్వీకరించిన సిరికొండ మధుసూదనచారి ని హైదరాబాద్ లో కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియచేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని బిఅర్ఎస్ పార్టీ కి సంబంధించిన పలు విషయాల ను నన్నపునేని నరేందర్ చర్చించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



చిట్యాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన బుర్ర మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన యువకులు రూ. 32వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద బాధిత కుటుంబానికి చెందిన మహేష్ మృతి చెందడం తీరని లోటు అని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని యువకులు భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్కూరి నరేందర్, గంగాధరి రాజు, ఎండి రాజ్ మహమ్మద్, బుర్ర శ్రీనివాస్, నేపాలి రాకేష్, చిలుమల రాజేష్, బండి రాజు, గాజర్ల అఖిల్, మాటూరి లవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన బెజాడి బీరప్ప



బచ్చన్నపేట అక్టోబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య): బచ్చన్నపేట మండలములో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు ,పోచన్నపేట, తమ్మడ పల్లి గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాల మండపాలను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి, ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో మండల , జిల్లా గ్రామస్థాయి నాయకులు ప్రజలు , కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

# పల్లకి సేవలోఎమ్మెల్యే నాయిని రాజేందర్



హన్మకొండ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:: ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన వేయి స్తంభాల ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు లో భాగంగా చివరి రోజు పూజా కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





అనంతరం అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్న ఆయన అమ్మవారి కృపాకటాక్షములు, చల్లని దీవెనలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత ప్రతిమల నిమజ్జనం



చిట్యాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్: దసరా పండుగను పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండలం లోని పలు గ్రామాలలో దుర్గా మాత ప్రతిమలను ఏర్పాటు చేయగా ఆదివారం పూజల అనంతరం ఊరేగించి నిమజ్జనం చేశారు. దుర్గామాత ప్రతిమలకు తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన చివరి రోజు ఆదివారం వేద పండితుల మంత్రోచ్ఛారణ పూజలు అనంతరం గ్రామాలలో దుర్గామాతను ఊరేగించారు. నవరాత్రి ఉత్సవంలో నైన్ పాక లో శ్రీ రామకృష్ణ పరమహంస మందిరంలో దుర్గామాతను దర్శించుకొని 108 నిమ్మకాయల మాల వేసిన ట్రీమ్స్ తిరుపతి, నైన్ పాక యూత్ ప్రెసిడెంట్ గుండు నగేష్, యూత్ నాయకులు కైరిక రాజు పటేల్, చిన్నాల సాయికృష్ణ, మాచర్ల దయ గౌడ్, మారెళ్ళ సమ్మిరెడ్డి, గువ్వటి కర్ణజి, మురహరీ ప్రవీణ్, వంశీ, తోట్ల రాకేష్, పిట్టల నాగరాజు, అనిల్, ర్యాకం రాజేందర్, సూత్రపు వంశీ, నేపాలి వేణు సింగ్, గడ్డం వెంకటేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## సౌమ్యకిరాణం కూల్ డ్రింక్ షాపు ప్రారంభం



నెల్లికుదురు అక్టోబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని రామన్నగూడెంగ్రామానికి చెందినబొల్లం సోమయ్యఅనితదంపతులుకాచికల్ ఎక్స్ రోడ్డు వద్ద సౌమ్య కిరాణం కూల్ డ్రింక్స్ షాపునుశనివారంప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికిమాజీమండల రైతు కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి,పాశం అశోక్,మాజీ ఎంపిటిసి పాశం వీరన్న,పిర్నాక సుధాకర్,సాయిలు,బ్రహ్మయ్య,పాశం శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

## ఈనెల 18న జరిగే సీపీఎం పార్టీ మండల మహాసభను జయప్రదం చేయండి.. సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు



కేసముద్రం,అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణను ఆపాలని దేశంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు,ఉపాధి కల్పించాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని,బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హైడ్రా పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈనెల 18న కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో జరిగే సీపీఎం పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలని మార్తినేని పాపారావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం, అల్లుగొండ సావిత్ర, గొడిషాల వెంకన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు

# అంగ రంగ వైభవంగా దసరా ఉత్సవాలు






### ఓట్స్ వాలంటరీ ఆధ్వర్యం లో రావణ వధ అతిథి గా హనుమాండ్ల రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎం ఎల్ ఏ దంపతులు యశస్వినీ రాజారాం మోహనరెడ్డి

తొర్రూరు అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణంలోని యతి రాజారావు పార్క్ ప్రాంగణంలో ఓట్స్ వాలంటరీ ఆర్గనైజింగ్ వారు ఏర్పాటు చేసిన రావణా వద కార్యక్రమలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రాజారామ్మోహన్ రెడ్డి దంపతులు, డా, హనుమాండ్ల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి సకల విజయాలను సిద్ధింప చేయాలని, ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లి విరవాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శు భాకాంక్షలు తెలిపారుబిఅధర్మం పట్ల ఎవరు నిలబడ్డ అంతం తప్పదని, విలువలతో కూడిన జీవితాన్నీ గడపాలీ సమాజంలో మహిళలు అసమానతలు లేని జీవితాన్ని గడపాలని, హక్కులలో పురుషులతో పాటు సమానంగా ఉండాలని అన్నారు. శక్తివంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని అన్నారు. ధర్మస్థాపనకు నిదర్శనంగా విజయాలను అందించే విజయదశమిగా దసర పండుగను. దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజు శుభ సూచికగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు,అనాటి కాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రం ముందంజలో నిలిచిందని, ప్రజా ప్రభుత్వ పాలన దేశానికే. ఆదర్శమన్నారుబివిజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ. ఫలించాలని, ఆకాంక్షించారు. శ్రీ శక్తిని పూజించే ప్రజలందరూ. సమాజంలో ఉన్న స్త్రీలందరినీ గౌరవించాలని. సూచించారు విజయదశమి స్ఫూర్తినికొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ లు ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులుపాల్గొన్నారు. కార్య క్రమం లో డాక్టర్ నుమాండ్ల రాజేందర్ రెడ్డి మాట్లాడు తూ ధర్మ పాలన కోసం ఝాన్సీ రెడ్డి యశ్వినిని రెడ్డి కట్టు బడి పాలకుర్తి నియోజక వర్గ అబివుర్ధి కోసం కట్టు బడి పాలన కొన సాగిస్తామని అన్నారు.

# ఆనందోత్సవం లో దసరా ఉత్సవాలు





పెద్ద వంగర అక్టోబర్13 సూర్య మేజర్ న్యూస్ పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో సంతోషంతో దసరా ఉత్సవాలు దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. బొమ్మల కొలువు పెట్టడం ఒక ఆనవాయితీ. ఆలయాలలో అమ్మవారికి ఒక్కోరోజు ఒక్కో అలంకారం చేస్తారు. పదవరోజు పార్వేట ఉంటదసరా పండుగ విజయదశమి నాడు జరుపుకోవడం జరుగుతుంది. తెలుగు వారు దసరాని పది రోజులు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. తెలంగాణాలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు. తెలంగాణా పల్లెల్లో ప్రతి అమావాస్యకి స్త్రీలు పట్టు పీతాంబరాలు ధరించడం ఆనవాయితీ. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకున్నారు, అదే విజయదశమి

# నరేష్ రెడ్డి లేకపోవడం పార్టీకి తీరని లోటు

## ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డి



మరిపెడ,అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య):నరేష్ రెడ్డి లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుని డోర్నకల్ నియోజకవర్గంలో ఆయన చేసిన సేవలు ఎలకట్టలేనిందని కాంగ్రెస్ పార్టీ సలహాదారులు ఏం నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మరిపెడ మండలం పురుషోత్తమయగూడెంలోని వారి స్వగృహంలో కీ.శే. నూకల నరేష్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ పదవి ఆశించకుండా కేవలం ప్రజల పక్షాన నిలబడి పోరాడి కొట్లాడిన నాయకుడు నూకుల నరేష్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు.వారి వెంట ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ జిల్లా నాయకులు యుగేందర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, పార్టీ నాయకులు గంధసిరి అంబరీష,రాంలాల్,మండల నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# మోక్షిత్ కుమార్ ను సన్మానించిన చింతి రెడ్డి సాంబ రెడ్డి

## నిరుపేద విద్యార్థి ఎంబిబిఎస్ సాధించడం హర్షనీయం మండల మాజీ వైస్ ఎంపీపీ.



పరకాల రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకులు పల్లెర్ల విద్యాసాగర్ గీతాదేవి కుమారుడు మోక్షిత్ కుమార్ ఇటీవల నీట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ సాధించడం హర్షనీయమని నాగారం గ్రామానికి మంచి పేరు తీసుకురావడం సంతోషకరమని పరకాల బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మోక్షిత్ కుమార్ ను బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు చింతి రెడ్డి సాంబ రెడ్డి మండల వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన మోక్షిత్ కుమార్ ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తిలో ఉన్నత చదువులు చదివి పుట్టి పెరిగిన ఊరుకు సేవలు అందించాలని వారు అన్నారు. మీ ఆశీర్వాదాలు నాకు ఆశీస్సులు మీ ఆశీర్వాదాలతో నాగారం గ్రామానికి మునుముందు వైద్య సేవలు అందిస్తానని మోక్షిత్ కుమార్ హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ ఫ్లెక్సీలను చింపిన గుర్తుతెలియని దుండగులు

## -నిందితులపై పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## - ఫ్లెక్సీల రగడపై గందరగోళం లో నాగారం గ్రామస్తులు



పరకాల రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామం బస్టాండ్ కూడలి వద్ద నాగారం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు వెలువతో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు దసరా పండుగ శనివారం రోజు అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చింపి వేశారని పరకాల పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న సిఐ క్రాంతికుమార్ వివరాల ప్రకారం మండలంలోని నాగారం బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు శనివారం రోజు అర్ధరాత్రి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని గుర్తుతెలియని దుండగులు చింపి వేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరకాల పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగిందని అనుమానితులపై త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షించేది లేదు అని సిఐ క్రాంతి కుమార్ తెలిపారు . ఫ్లెక్సీలు చించివేతపై గ్రామంలో గ్రామ ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో ఇరువర్గాల మధ్యలో ఈ గొడవలు పదేళ్లుగా ఇదే తతంగం జరగడంపై గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రశాంతంగా దసరా ఉత్సవాలు ముగిసాయి అనుకుంటే మళ్లీ పెక్సీలు చించి మరో ఫ్లెక్సీ ల రగడ మొదలైందా అంటూ గ్రామస్తులు మండి పడుతున్నారు.

# నాగారం లో పోలీస్ వారి భారీ బందోబస్తు మధ్యలో దసరా ఉత్సవాలు





## -ప్రశాంతంగా ముగిసిన దసరాఉత్సవాలు

## -ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు

పరకాల రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలో శనివారం దసరా ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో పోలీస్ వారి భారీ బందోబస్తు మధ్యలో దసరా ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి ఆటంకాలు జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరిపించుకున్నారు. గొడవలకు కేరాఫ్ అడ్రస్ గా మారే నాగారం గ్రామం దసరా ఉత్సవాలలో ఎలాంటి గొడవలకు చోటు చేసుకోకపోవడంతో గ్రామస్తులు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. చిన్న చిన్న తోపులాట ల మధ్యలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు బాధ్యత వహించిన గ్రామ పెద్దలకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# శ్వేతార్కలో శాంతి కళ్యాణం తో ముగిసిన దేవీ నవరాత్రులు





కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో శారదియ శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా శనివారం రోజున జరిగిన దుర్గా మల్లేశ్వర స్వామి శాంతి కళ్యాణం తో ఉత్సవాలు ముగుసాయి. బ్రహ్మశ్రీ అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆనంద్ కుమార్ త్రిపాటి విశేష అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. మొదలు స్వామివారి ఉత్సవమూర్తులను నూతన వస్త్రములు మంగళ సూత్రలు ఆదిగణపతి ప్రదక్షిణ గావించి అనంతరం కళ్యాణం నిర్వహించారు. అనంతరం హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం 9 రోజుల పాటుగా నిర్వహించిన ప్రధాన కలశ జల సంప్రోక్షణ నిర్వహించడం జరిగింది. బ్రహ్మశ్రీ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు ఉమారాణి, ఉమాదేవి, నాగలక్ష్మి, పాక పవన్, మేనేజర్ లెక్క రవి, అరుణ్ రెడ్డి, పిఆర్వో మనీదీప్, పద్మ, శ్రీనివాసరావు, మనోజ్ త్రిపాఠి, హరికృష్ణ స్వామి, రోహిత్ త్రిపాఠి, హర్షిత్ త్రిపాఠి, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతిభ గల విద్యార్థులకు అందుతున్న స్వచ్ఛంద సంస్థల సహకారం

**- కెవిఎల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్**

**పోటీలలో గెలుపొందిన వారికిబహుమతుల ప్రధానోత్సవం**



నెల్లికుదురు అక్టోబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) తండాలో ప్రతిభావంతులైన విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారం అందుతుందని కెవిఎల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులుసురేష్ అన్నారు.ఆదివారం మండలంలోనిపంతులు తండాలో దసరా పండుగ పురస్కరించుకొనిగణేష్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బద్రు ఆధ్వర్యంలోనేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ శాస్త్రవేత్త మోహన్,కెవిఎల్ ఫౌండేషన్వ్యవస్థాపకులు సురేష్ సహకారంతోతండాలోని పదవ తరగతి లోపు విద్యార్థులకు చదరంగం,క్యారం,జనరల్ నాలెడ్జ్,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య రవిమాట్లాడుతూప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకుస్వచ్ఛంద సంస్థల సభ్యులను అభినందించారు.సురేష్ మాట్లాడుతూపోటీలలో సుమారు 23 మంది పాల్గొనగా 9 మంది విద్యార్థులు గెలిచినట్లుతెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు అవార్డు,సర్టిఫికెట్లు,డిక్షనరీలను బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోతు నరేష్,బోడ అభినవ్,బోడ ఆకాంక్ష,హారిక,బానోతు దేవ్ సింగ్,నితిన్,భూక్య అనిల్,బోడ వీరన్న,భూక్య గణేష్,భూక్య సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సెల్ఫోన్ అప్పగింత, అభినందించిన పోలీసులు



శాయంపేట, అక్టోబర్ 13, ( సూర్య న్యూస్) : రోడ్డుపై దొరికిన సెల్ ఫోను మానవతా దృక్పథంతో బాధితుడికి అప్పగించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించగా పోలీసులు పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అప్పగించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అరికిళ్ళ సురేష్ కు పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట మూలమలుపులు కేజీబీవీ గురుకుల పాఠశాల సమీపంలో స్మార్ట్ ఫోన్ దొరికింది. దీంతో సురేష్ ఫోను బాధితుడికి అప్పగించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రామ్ నాయక్ కు అప్పగించాడు. ఫోన్ నెంబర్ ద్వారా పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన దార బిక్షపతి ఫోన్ గా గుర్తించారు. బాధితుడికి సమాచారం అందించి స్థానిక పోలీస్ స్టేషన్లో అతని ఫోనును అతనికి అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్ అందించిన సురేష్ కు, పోలీసులకు బిక్షపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దొరికిన స్మార్ట్ ఫోన్ అప్పగించిన సురేష్ ను ఎస్ఐ ప్రమోద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాం నాయక్, సిబ్బంది అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు

## లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి చిదిరాల నవీన్ కుమార్ తమ్మీ రమేష్



తొర్రూరు అక్టోబర్13 మేజర్ న్యూస్ (సూర్య)లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన ది.12/10/2024 శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో దేవస్థాన ఆచార్యులు శ్రీకాంత్ యాదగిరిఆచార్యులవారు షమీ పూజ నిర్వహించి మన సంస్కృతిసాంప్రదాయాలు దసరా పండుగ యొక్క ప్రాముఖ్యతను చెడుపైమంచివిజయమే దసరా అని వివరించడం జరిగింది2) దసరా పండుగ (విజయదశమి)ని పురస్కరించుకొని లయన్ మిత్రులకు భక్తులకు ప్రసాదవితరణ మరియు మంచినీరును అందించనైనది.ఈ కార్యక్రమంలో పి డి జి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి గారు మరియు పి డి జి లయన్ లక్ష్మీనరసింహారావు లయన్ వెంకట్ రెడ్డి లయన్ డాక్టర్ యాదగిరి రెడ్డి గారు లయన్ ఎం వెంకటేశ్వర్ రావు లయన్ తమ్మి ఉపేందర్ రావు లయన్ ప్రతాపం వెంకటేశ్వర్లు లయన్ కోన ప్రభాకర్ లయన్ యాకూబ్ గారు లయన్ చీదర మహేష్ లయన్ నల్లా కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్ లయన్ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






గూడూరు అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1995- 96 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము పదవ తరగతి వరకు చదువుకున్న పాఠశాలలో పదవ తరగతి చదివి 28 సంవత్సరాల తర్వాత అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను సత్కరించి తమకు ఉపాధ్యాయులు బోధించిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ తమ తోటి క్లాస్మేట్స్ తో కలిసి ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో గోవర్ధనం, మురళి,బోడ ఎల్లయ్య,నూకల సురేందర్, లక్ష్మయ్య,బాలరాజు, మహమూద్, జగన్,నరేష్,నవనీత,అనురాధ, లక్ష్మి, గురువులు త్రిశూలం, ఇబ్రహీం, మాణిక్యం, వీరబ్రహ్మచారి, శ్రీధర్,రంగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు





## దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులు

కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం విష్ణుపూరి ప్రధాన రహదారి పైన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ముందర స్థాపించిన దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థాపించిన దుర్గామాత అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ శ్రీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆలయం కమిటీ వారు ప్రతి రోజు నియమనిష్టలతో అమ్మవారి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టీం సభ్యులు కొండ శివ, జక్కుల మల్లేష్, టింకు యాదవ్, క్రాంతి, ప్రవీణ్, రొమేష్, బన్నీ, చింటూ, మోహన్, పాషా, అంకుష్, వేణు, దేవేందర్, సాయి, మహేష్, ప్రతీక్, రాజ్యవర్ధన్, అజయ్ పాల్గొని దేవి శరన్నవరాత్రులను విజయవంతం చేసారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు




శాయంపేట, అక్టోబర్ 13,(సూర్య న్యూస్ ) :మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో శనివారం దసరా ఉత్సవాల ఘనంగా నిర్వహించినారు.దసరా వేడుకల అనంతరం శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవమూర్తులను డప్పు చప్పుళ్ళ మధ్య గ్రామపురవీధుల గుండా ఊరేగిస్తూ హరిజనవాడలోని జమ్మి చెట్టు వద్దకు తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రదక్షిణాలు చేసి జమ్మి పూజ నిర్వహించినారు. పూజ అనంతరం అర్చకులు జమ్మి ఆకులను కంకణాలను అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి భక్తులకు పంచారు .స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి,గట్ల భగవాన్ రెడ్డి,వంగల పరమేశ్వర్, వలపదాసి వెంకటరమణ,బాసని మధుసూదన్, మామిడి భరత్ కుమార్, గొట్టిముక్కుల రమేష్ ,పైండ్లరమేష్, పాడి సమ్మిరెడ్డి,వినుకొండ శంకరాచారి,భాసాని సదాశివుడు, చంద్రమౌళి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా రోజు అక్కడ జాతీయ జెండా ఆవిష్కరణ

### నైజాం నవాబు కాలం నుండి వస్తున్న ఆనవాయితీ



గార్ల అక్టోబర్ 13 మేజర్ న్యూస్ ( సూర్య )మండల కేంద్రము లోని మసీద్ సెంటర్ లో మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో మంగమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు.వివరాల్లోకి వెళితే నైజాం నవాబుల కాలంలో గార్ల మండలంలో దసరా పండుగ రోజు నైజాం నవాబు నీలిరంగు జెండాల్లో నెలవంక గల జెండా ఎగరవేసేవారని నైజాం నవాబు కాలం అంతరించిన నాటి నుంచి ప్రతి ఏటా దసరా పండుగ రోజున స్థానిక మసీద్ సెంటర్ లో జాతీయ జెండా ఆవిష్కరించడం ఆనవాయితిగా వస్తుంది. దేశంలో ఎక్కడ లేనివిధంగా విజయదశమి రోజు జాతీయ జెండా ఆవిష్కరించడం గార్లలో కొన్నేళ్లుగా కొనసాగుతుందని స్థానికులు చెబుతున్నారు.1952 లో గార్ల టౌన్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా మాటేటి కిషన్ రావు ఎన్నికయ్యారు. నాటి దసరా పండుగ రోజు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మసీద్ సెంటర్ లో కాంగ్రెస్ జెండా ఎగిరేశారు. అప్పట్లో గార్ల మసీద్ సెంటర్ లో జాతీయ జెండా గద్దె వద్ద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుండగా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీ నాయకుల మధ్య ఘర్షణ జరిగాయి. ఈ విషయం పై హై కోర్టుకు వెళ్లగా హైకోర్టు దేశభక్తికి చిహ్నంగా, మతసామరస్యానికి ప్రతీకగా జాతీయ జెండా ఎగరేయాలని తీర్పు ఇచ్చింది. దీంతో నాడు గార్ల మున్సిపల్ చైర్మన్ మాటేటి కిషన్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. నాటి నుంచి ఇదే ఆనవాయితీకొనసాగిస్తున్నారు.శనివారం నాడు మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో మంగమ్మ ఆధ్వర్యంలో మసీద్ సెంటర్ లో ని గద్ద పై ఎంపీడీవో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# కాజీపేటలో వీధి వీధిన రావణ వద వేడుకలు









కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలో వీధి వీధినా రావణాసుర బొమ్మలను ఏర్పాటు చేస్తుంటారు. విద్యానగర్, ఆర్య నగర్, వెంకటాద్రి నగర్, బాపూజీ నగర్, కడిపికొండ, డీజిల్ కాలనీ ఏరియాలలో పెద్దపెద్ద రావణాసుర బొమ్మలను ఏర్పాటు చేస్తుంటారు. కానీ, డీజిల్ కాలనీలో గత 40 సంవత్సరాల కు పైగా దసరా రోజుల రావణాసుర వద వేడుకలు జరుగుతున్నాయి. రైల్వే కల్యాణ మండపం వెనకాల ఉన్న మైదానంలో ఈ రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. బాపూజీ నగర్ లో కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ ఆధ్వర్యంలో బాపూజీ నగర్ చౌరస్తాలో రావణాసుర వదలు ఏర్పాటు చేస్తారు. కడిపికొండ లో కడుపుకున్న చౌరస్తాలో రావణ వాళ్లను ఏర్పాటు చేస్తారు. విద్యానగర్లో గూడెపు జనార్దన్ ఆధ్వర్యంలో, వీరాంజనేయులు ఆధ్వర్యంలో రావణ వదా కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఇలా ఒకదాని తర్వాత ఒకటి రావణావద కాల్చడం జరుగుతుంది. దాదాపుగా గంట నుండి గంట 30 నిమిషాల వరకు టపాసు మూతలు కాజీపేట నగరం మొత్తం వినపడతాయి.

# తొర్రూరు ఆర్ టి సి కి దసరా బొనాంజా




## డిపో కు ఆదాయం పెంచిన మేనేజర్

### ప్రయానికు ల కు చుక్కలు చూపించి న డిపో మేనేజర్

తొర్రూరు అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు డిపో మేనేజర్ దసరా పండుగకు స్వగ్రామాలకు వెళ్లి హైదరాబాద్ తిరిగి వచ్చే వారికి చుక్కలు చూపిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ . బస్సులు తగ్గించి. ఛార్జీలు పెంచడంతో ఆర్టీసీపై ఆధార పడిన ప్రయాణికులు.వరంగల్ తదితర నగరాల నుంచి తగినన్ని బస్సులు లేకపోవడంతో బస్టాండ్ల వద్ద గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇక ఛార్జీలను మరోసారి పెంచారని ప్రయాణికులు వాపోతున్నారు. ఉప్పల్ నుంచి తొర్రూరు స్పెషల్ ఎక్స్ప్రెస్ బస్సుకు అక్టోబర్ 9న రూ.270 వసూలు చేయగా 13 వ తారీఖున తొర్రూర్ నుంచి ఉప్పల్ వరకు రూ.320 వసూలు చేస్తున్నారని ప్రయాణికులు అన్నారు స్పెషల్ బస్ లు అని చెప్పి డీలక్స్ బస్ కు మాములు గా 290 రూపాయలు దసరా ముందు తరువాత 350 రూపాయలు వసూలు చేసినారు.ఇలాంటి సంఘటన లు జరగ కుండా ముందు ముందు ప్రయాణికుల మీద అదనపు భారం పడ కుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు

**గడప గడపకు ప్రసాదం అందెలా పులిహోర దాతగా**

**చిలువేరు సమ్మి గౌడ**

**200 మంది మహిళా సోదరీ మణుల తో కలిసి**

**దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న సమ్మిగౌడ్**

కేసముద్రం,అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీరన్న దేవుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి దశమ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భవాని మాతా కుంకుమార్చన పూజకు గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై 200 మంది మహిళా సోదరీమనులు, కమిటీ సభ్యుల తో కలిసి దేవీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సమ్మయ్య గౌడ్ అమ్మవారి నవరాత్రి ఉత్చవాళ్ళో అమ్మవారికి సమర్పించినటువంటి వస్త్రాలను,కుంకుమ భరణి ని, కలషమును డ్రా పద్ధతి లో తీసి డ్రా లో గెలుపొందిన విజేతలకు అందజేశారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు ఈ విధంగా మొక్కులు చెల్లించే అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు



సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానం లో ఉండే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అదేవి ధంగా అమ్మవారి కుంకు మార్చన పూజలలో వీరితోపాటు ఉప్పర పల్లి వాస్తవ్యులు, బచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి దివ్య,శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జీజుల సందీప్, ఉపాధ్యక్షులు గోనె మోహన్ రెడ్డి, కోశాధికారి ఏర్పుల శ్రీనాథ్,సభ్యులు పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్మనబోయిన రంజిత్, సోమ మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వినయ్, యనాల అశోక్, రతన్, మెండే రాకేష్ తోపాటు పలువురు మహిళా మణులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



## -పెద్దముప్పారం కలాన్

దంతాలపల్లి,అక్టోబర్ 13(సూర్య మేజర్ న్యూస్):పదవ తరగతి 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జడ్పీహెచ్ఎస్ ముప్పారం కలాన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.గత 22 సంవత్సరాల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళంను నిర్వహించుకోవడం అందరికీ ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలియజేయడం జరిగింది. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి మేడం గురువులు ఇట్టే సోమిరెడ్డి, భాస్కరాచారి, ముత్తయ్య, బుచ్చయ్య, విజయ్ కుమార్, చలపతి, రాములు గార్లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు బండి మహేష్, మధుసూదన్ రెడ్డి, గుర్రం వెంకన్న, రమణ, లింగన్న, శ్రీకాంత్, సంతోష్ ,సుదీర్, అనిత, అనుష, ప్రణిత, సంధ్య, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన కేసులో మృతుని భార్యతో పాటు మరో ఇద్దరు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన ఎస్ ఐ మురళీధర్ రాజ్..**

ఎస్సై మురళీధర్ రాజ్ ను అభినందించిన జిల్లా ఎస్పీ..

కేసముద్రం, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):భర్తను భార్య హత్య చేసిన సంఘటన కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో శనివారం నాడు చోటు చేసుకుంది.ఈ సందర్భంగా ఎస్సై మురళి ధర్ రాజ్ వివరాలను మీడియాకు వెల్లడించారు. కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో కడప జిల్లాకు చెందిన భార్యభర్తలు బతుకు తెరువు కోసం వచ్చి సుతారి పని చేస్తూ పెనుగొండ గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి జీవిస్తున్నారు.మొదటి నుండి అమీనాది రెండో పెళ్లి కావడం వాళ్ళ తన భర్త ప్రశాంత్ అనుమానిస్తూ అక్రమ సంబంధాలు అంటకడుతూ,ఆమీనాకు మొదటి సంబంధానికి పుట్టిన ఇద్దరి పిల్లలు నాకు పుట్టలేదు అని ప్రతిరోజు త్రాగివచ్చి తిడుతూ, కొడుతూ ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలోనే భార్య తన తమ్ముడు అమ్మను ఒప్పించి ముగ్గురు కలిసి ప్రశాంత్ ను చంపాలని నిర్ణయించుకొన్నారన్నారు.లక్కే ప్రశాంత్ భార్య ఆమె తమ్ముడు కడియాల అమీర్ భాష తల్లి కడియాల నూర్జహాన్ పతకం ప్రకారం తేది శుక్రవారం రాత్రి సమయంలో ముగ్గురు కలిసి తాడుతో మెడ బిగించి చంపినారని తెలిపారు. అమీనా కసి తీరక గరిటెను వేడి చేసి తన భర్త ప్రశాంత్ మర్మంగాలను కాల్చిందని చెప్పారు. ఆ తర్వాత ఊళ్లో ఎవరికి అనుమానం రాకుండా రైల్వే ట్రాక్ మీద పడేద్దామని నిర్ణయించుకొని ఆటోను తెప్పించుకొని ఆటోలో మహబూబాబాద్ రైల్వే గేటువైపుతీసుకొని వెళ్తుండగా ఆటో డ్రైవర్ కి అనుమానం వచ్చి నిలదీయగా అసలు విషయం బయట పడిందని పేర్కొన్నారు.ఈ విషయం ఆటోడ్రైవర్ రాము పోలీసులకు తెలియజేశాడని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి ఆ కేసులోని ముగ్గురు నేరస్తులను గూడూర్ సీఐ, ఇంచార్జి రూరల్ సీఐ బాబు రావు నిందితులను అరెస్టు చేసి ముగ్గురిని రిమాండుకు తరలించారు.భాధ్యతాయుతంగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ రాము 100 కు డయల్ కు ఫోన్ చేసి నేరం గురించి పోలీసులకు తెలియజేశాడు. ఈ కేసును చేధించిన ఎస్ ఐ మురళీధర్ రాజ్ ను, పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు





కేసముద్రం,అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య)కేసముద్రం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేసముద్రం స్టేషన్ లోని బొడ్రాయి వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మేకపోతును నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం జమ్మిచెట్టు వద్ద అర్చకులు అనంత రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక షమీ పూజలు నిర్వహించిన అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేసముద్రం స్టేషన్ తాజా మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మాజీ సర్పంచ్, బొడ్రాయి కమిటీ అధ్యక్షులు జాటోత్ సుజాత హరి నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగగా పట్టణ కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఏర్పాటు చేసిన రావణ సూర వధ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వేలాది జనం తరలి వచ్చి రావణసురా ప్రతిమను దగ్ధం చేస్తున్న కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు,సార గొల్ల సంగె రాజ్ కుమార్, యాదవ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,మార్కెట్ డైరెక్టర్ ఎండీ అయూబ్ ఖాన్,అల్లం శ్రీకాంత్,మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, మాజీ వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, పరాంకుశం అన్నపూర్ణ శ్రీహరి, ఏడునుతుల విజేందర్ రెడ్డి,తోడేటి వెంకన్న,సంతోష్,భీమా నాయక్, బానోత్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల కట్టడి

### సీఐ నాగార్జున రావు






కాటారం, అక్టోబర్ 13, మేజర్ సూర్య న్యూస్: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాల కట్టడి చేయవచ్చునని కాటారం సిఐ నాగార్జున రావు అన్నారు. ఆదివారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున రావు మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దుహొదపడతాయి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను అదుపులో చేయవచ్చునని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితులలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ ఐ అభినవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పూసల శశికాంత్ , చిగురు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా, దుర్గాష్టమి నవరాత్రి ఉత్సవాలు



మరిపెడ,అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాష్టమి వేడుకలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జమ్మి చెట్టు వద్ద అర్చకులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ జమ్మి చెట్టు ఆకులను ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మరిపెడ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి,బీసీ జిల్లా అధ్యక్షులు వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబరీష, రామ్ లాల్,వెంకన్న,సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు,కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు,